భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

8, జనవరి 2026, గురువారం | భారత్ సమాచార్

# రోజుఖాళీగా దర్శనం ఇస్తున్న ఏపీఎం కుర్చీ



**భారత్ సమాచార్, మెదక్ జిల్లా**: వెల్దుర్తి మండల కేంద్రంలోని స్త్రీ శక్తి మండల మహిళ సమైక్య కార్యాలయంలో ఏపీఎం కుర్చీ రోజు ఖాళీగానే దర్శనమిస్తూ మహిళా సంఘాల సభ్యుల్లో తీవ్ర అసంతృప్తికి కారణ మవుతోంది. సమయానికి కార్యాలయానికి రాకపోవడం వల్ల కీలకమైన మహిళా సమైక్య కార్యక్రమాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. వివిధ గ్రామాల నుంచి కార్యాలయానికి వచ్చే మహిళలు అధికారిని కలవలేక నిరాశతో తిరిగి వెళ్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పథకాల సమాచారం, ఆమోదాలు, మార్గదర్శకాలు లేకపోవడంతో సమైక్య కార్యకలాపాలు అస్తవ్యస్తమవుతు న్నాయి. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులే ఇలా నిర్లక్ష్యం చూపితే మహిళల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని సభ్యులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఏపిఎం విధుల్లో నిర్లక్ష్యంపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

© 2026 Bharath Samachar 